
పగటి కాంతి




జగద్గిరిగుట్ట ఇందిరాగాంధీ సర్కిల్‌లో వెలుగుతున్న విద్యుత్ హైమాస్ట్ లైట్లు

ఏ రోజుకారోజు పెరుగుతున్న ఉష్ణోగ్రతలతో ప్రజలు అల్లాడుతుంటే.. రోజురోజుకు విద్యుత్ దుర్వినియోగం అవుతోంది. ఒకవైపు సిబ్బంది నిర్లక్ష్యం.. మరోవైపు అధికారుల అలసత్వంతో విద్యుత్ వృథా అవుతోందని ప్రజలు ఆరోపిస్తున్నారు. కూకట్‌పల్లి సర్కిల్ పరిధిలోని ఆల్విన్‌కాలనీ, వివేకానందనగర్ డివిజన్‌లలో పట్టపగలే వెలుగులు చిమ్ముతున్నాయి వీధిలైట్లు. ఉదయం వీధి దీపాలు ఆపివేయాల్సిన సిబ్బంది పట్టించుకోకపోవడంతో వారం రోజులుగా ఇదే పరిస్థితి. ఆటోమేటిక్ ఆన్‌ఆఫ్ సిస్టమ్ ఉన్నప్పటికీ అవి పనిచేయం లేదని సంక్షేమ సంఘాల పెద్దలు చెబుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి సమస్యపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. – ఆల్విన్‌కాలనీ



రక్షాపురం కాలనీలో..



ఆల్విన్‌కాలనీ ఫేజ్-1లో..

జేఎన్టీయూలో 'ఏఐ, మెషీన్ లెర్నింగ్' ప్రారంభం



కార్యక్రమంలో మాట్లాడుతున్న నిపుణుడు

కూకట్‌పల్లి: జేఎన్టీయూలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషీన్ లెర్నింగ్‌పై ఏఐ డేస్–2024 శనివారం ప్రారంభమైంది. ఏఐ–4 సొసైటీ థీమ్‌తో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. రెండు వేలమందికి పైగా ఐటీ నిపుణులు, పరిశోధకులు, స్టార్టప్‌లు విద్యార్థులతో పాటు ప్రముఖ టెక్ కంపెనీల నిపుణులు హాజరయ్యారు. సమావేశంలో ఏఐ పాలన, విధానపరమైన అంశాలపై విస్తృతంగా చర్చించారు. కార్యక్రమంలో భాగంగా తెలుగు ఏఐ వాయిస్ అసిస్టెంట్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో ఐఐటీ మద్రాస్ ప్రొఫెసర్ గౌరవ్ రైనా, తెలంగాణ అడిషనల్ డీజీపీ శిఖా గోయెల్, సేల్స్‌ఫోర్స్ వీపీ, ఇంజినీరింగ్ డాక్టర్ జైదీప్ గంగూలీ, కంప్యూటర్ సైన్స్ దిగ్గజం డాక్టర్ కృష్ణ పాలెం పాల్గొన్నారు. మొదటి రోజు వక్తలుగా పద్మభూషణ్ డాక్టర్‌వీ ఎస్ రామచంద్రన్, ఓజోనెటెల్ ఫౌండర్, సీటీఓ చైతన్య, టెక్ మహీంద్రా వీపీ నాగ్ మల్లాది, స్వేచ్ఛా వ్యవస్థాపకుడు వై.కిరణ్ చంద్ర, సీనియర్ సలహాదారు, సాలమండర్ నాగి వి, ఫేజ్ బుక్ ఇండియా డైరెక్టర్ సునీల్ అబ్రహం, టెక్ వేదిక ఫౌండర్ సీఈఓ సాయి ఎస్, స్వేచ్ఛ కార్యదర్శి ప్రవీణ్ చంద్రహాస్ తదితరులు పాల్గొన్నారు.

మతసామరస్యానికి ప్రతీక రంజాన్



ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఆరెకపూడి గాంధీ తదితరులు

భాగ్యనగర్‌కాలనీ: రంజాన్ సందర్భంగా హైదర్‌నగర్‌లోని మసీదులో నిర్వహించిన దవాత్–ఏ–ఇఫ్తార్ విందు కార్యక్రమంలో శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, స్థానిక కార్పొరేటర్ నార్నే శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ.. రంజాన్ మాసం చాలా పవిత్రమైనదన్నారు. పండుగ నేపథ్యంలో ఇఫ్తార్ విందు ఇవ్వటం అభినందనీయమన్నారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో ముస్లింల సంక్షేమానికి అనేక పథకాలు ప్రవేశపెట్టామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుర్తుచేశారు. కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో మస్తాన్‌రెడ్డి చేరిక



మస్తాన్‌రెడ్డిని పార్టీలోకి ఆహ్వానిస్తున్న బండి రమేశ్

మోతీనగర్: కాంగ్రెస్ చేపట్టిన ఆరు గ్యారంటీ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరానని వీ టీం వ్యవస్థాపక అధ్యక్షుడు, బీఆర్‌ఎస్ పార్టీ అల్లాపూర్ డివిజన్ యువజన విభాగ అధ్యక్షుడు దేవరెంటి మస్తాన్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేశ్ సమక్షంలో ఆ పార్టీ అల్లాపూర్ డివిజన్ అధ్యక్షుడు మహ్మద్ మొహినుద్దీన్ ఆధ్వర్యంలో మస్తాన్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయనతో పాటు మరికొందరికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మస్తాన్ రెడ్డి మాట్లాడుతూ.. తాను పదేళ్ల బీఆర్‌ఎస్ పార్టీలో వివిధ హోదాల్లో పనిచేశానని, ఇప్పుడు కాంగ్రెస్ పటిష్టత కోసం కృషి చేస్తానన్నారు. పార్టీలో చేరినవారిలో అంకమ్మరావు, ఆదినారాయణ, సతీశ్‌రెడ్డి, సత్యనారాయణ, భాను, అనిల్‌కుమార్ ఉన్నారు. కార్యక్రమంలో లిల్లి శ్రీనివాస్ రెడ్డి, కనకయ్య ముదిరాజ్, నరసింహ యాదవ్, అబ్దుల్లా తదితరులున్నారు.

ఆలయంలో ప్రత్యేక పూజలు



మోతీనగర్: వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ పూర్వ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. బోరబండ, ఆర్కే సొసైటీలోని శ్రీచక్ర సహిత వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో చక్రమేరు ధ్వజ స్తంభ మంత ప్రతిష్ఠ సహిత మహా కుంభాభిషేకం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. కార్యక్రమంలో ఐవీఎఫ్ నగర అధ్యక్షుడు ఉటుకూరి శ్రీనివాస్ గుప్త, నాయకులు ఆకుతోట విఠలయ్య తదితరులున్నారు.





ముగిసిన పరీక్షలు

మూసాపేట: శనివారం పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. కూకట్‌పల్లి నియోజకవర్గ పరిధిలో 48 కేంద్రాల్లో విద్యార్థులు పరీక్షలు రాశారు. చివరి రోజు విద్యార్థులు ఒకరికొకరు వీడ్కోలు పలుకుతూ ఇళ్లకు వెనుతిరిగారు.

అంబీర్ చెరువును ఆహ్లాదకరంగా తీర్చిదిద్దుతాం



చెరువును పరిశీలించిన శ్రీనివాసరావు, ధనరాజ్ యాదవ్ తదితరులు

భాగ్యనగర్‌కాలనీ: హైదర్‌నగర్ డివిజన్ అంబీర్ చెరువును నిజాంపేట్ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, 8వ వార్డు కార్పొరేటర్ సురేశ్‌రెడ్డితో కలిసి స్థానిక కార్పొరేటర్ నార్నే శ్రీనివాసరావు శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ.. చెరువులో గుర్రపుడెక్క పేరుకుపోయి దోమలు వృద్ధి చెందుతున్నాయని, కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు పరిశీలనకు వచ్చామన్నారు. గుర్రపు డెక్క తొలగింపునకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ సహకారంతో అంబీర్ చెరువును అత్యంత సుందరంగా తీర్చిదిద్దుతామని చెప్పారు. కార్యక్రమంలో కాలనీ వాసులు నవీన్ నాయుడు, ధర్మారెడ్డి, వేణుగోపాల్, రాజు, రమేశ్, శివ, మనోహర్, రఘు, రాము, సుబ్బరాజు తదితరులు పాల్గొన్నారు.

'ఈటల వస్తేనే బాలానగర్ అభివృద్ధి'



వాకర్స్‌తో ముచ్చటిస్తున్న ఈటల, వడ్డేపల్లి తదితరులు

బాలానగర్: కూకట్‌పల్లి నియోజకవర్గంలోని బాలానగర్ డివిజన్‌లో శనివారం జరిగిన పరిచయ కార్యక్రమంలో మల్కాజ్‌గిరి బీజేపీ ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్‌తో కలిసి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొన్నారు. డివిజన్‌లోని పలు ఆలయాల కమిటీల అధ్యక్షులు, సభ్యులు, అసోసియేషన్ అధ్యక్షులు, సభ్యులతో ఈ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం రాజేశ్వరరావు ఆధ్వర్యంలో వివిధ పార్టీలకు చెందిన సుమారు 100 మంది మహిళలు, కార్యకర్తలు బీజేపీలో చేరారు. వారికి ఈటల రాజేందర్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రాజేశ్వరరావు మాట్లాడుతూ.. బాలానగర్ డివిజన్ బీజేపీకి కంచుకోటగా మారుతోందన్నారు. డివిజన్‌ని అభివృద్ధి పరచాలంటే మల్కాజ్‌గిరి ఎంపీగా ఈటలను గెలిపించుకోవాలన్నారు. కార్యక్రమంలో నాయకులు సురేందర్ రెడ్డి, శంకర్‌రెడ్డి, ప్రబారీ పాపయ్య గౌడ్, శ్రీకర్‌రావు, కార్పొరేటర్ మహేందర్, నర్సిరెడ్డి, రమేశ్, పద్మయ్య, లక్ష్మణ్, వెంకట్ సేనారెడ్డి, శివరంజని, సూర్యప్రకాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీజేపీతో మహిళలకు గౌరవప్రద స్థానం

మూసాపేట: మూసాపేట కార్పొరేటర్ కోడిచెర్ల మహేందర్ ఆధ్వర్యంలో శనివారం భరత్‌నగర్ పార్కులో బీజేపీ మల్కాజ్‌గిరి ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ వాకర్స్‌తో ముచ్చటించారు. ఈసారి కేంద్రంలో బీజేపీ పార్టీ 400 సీట్లు గెలుస్తుందని, అందులో మల్కాజ్‌గిరి స్థానం కూడా ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు. పదేళ్లుగా కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రజల కోసం అనేక సంస్కరణలు,మహిళలకు గౌరవప్రదమైన స్థానం కల్పించిందన్నారు. దేశంలో కాంగ్రెస్‌కు 35 మించి సీట్లు రావని, ఇక బీఆర్‌ఎస్ వీఆర్‌యస్‌గా మారిందని విమర్శించారు. ప్రజలందరు మోదీ వైపు అనంతరం జనతానగర్‌లోని మల్లన్నస్వామి ఆలయంలో పూజలు చేశారు. తర్వాత కైత్లాపూర్ గ్రౌండ్స్‌లో యువకులతో క్రికెట్ ఆడారు.కార్యక్రమంలో కార్పొరేటర్ మహేందర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డేపల్లి రాజేశ్వరరావు, కూకట్‌పల్లి అసెంబ్లీ కన్వీనర్ శ్రీకరరావు,రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యుడు మల్లేశ్ గౌడ్, డాకయ్య, కంచి మహేందర్, మహేశ్, శ్రీధర్, నాగరాజు, గిరి, శివ పాల్గొన్నారు.

వాకర్స్‌తో ఈటల మాటామంతి..

బాలానగర్: ఫతేనగర్ డివిజన్‌లోని ఓల్డ్ ఎయిర్‌పోర్టు రోడ్డులో మార్నింగ్ వాకర్స్‌తో ఈటల రాజేందర్ సమావేశమయ్యారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డేపల్లి రాజేశ్వరరావు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వాకర్స్ తమ సమస్యలను రాజేందర్‌కు తెలిపారు. అనంతరం యోగా చేస్తున్న వారిని పలకరించి వారి మద్దతు కోరారు. కార్యక్రమంలో కూకట్‌పల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి మాధవరం కాంతారావు, అసెంబ్లీ ప్రబారీ పాపయ్య గౌడ్, స్టేట్ కౌన్సిల్ మెంబర్ సురేందర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు శంకర్‌రెడ్డి, మూసాపేట కార్పొరేటర్ మహేందర్, కన్వీనర్ శ్రీకర్‌రావు, కృష్ణ గౌడ్, కంచి మహేందర్ పాల్గొన్నారు.



బక్కారెడ్డి చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న ఈటల

బక్కారెడ్డికి నివాళి..

బాలానగర్: నవజీవన్‌నగర్ కాలనీకి చెందదిన బీజేపీ సీనియర్ కార్యకర్త బక్కారెడ్డి కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఈటల రాజేందర్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావుతో కలిసి శనివారం ఆయన ఇంటికి వెళ్లి కుటుంబసభ్యులను పరామర్శించారు.

నేడు వారాంతపు కూరగాయల సంత

మోతీనగర్: మూసాపేట డివిజన్ స్నేహపురి కాలనీలో ప్రతి ఆదివారం వారాంతపు కూరగాయల సంత కొనసాగుతోంది. సంతలో తాజా కూరగాయలు, పండ్లు, నిత్యావసర వస్తువులు, గృహోపకరణాలు అందుబాటులో ఉంటాయి. అదే విధంగా సెంట్రల్ అల్లాపూర్ పర్వత్‌నగర్ చౌరస్తా, శ్రీ వివేకానందనగర్ ఆర్కే సొసైటీలో కూడా వారాంతపు సంత ఉంటోంది.

రైతుబజార్‌లో కూరగాయల ధరలు

కూకట్‌పల్లి: కూకట్‌పల్లి రైతు బజార్‌లో కూరగాయల ధరలు ఇలా ఉన్నాయి. టమోట 17, వంకాయ 18, బెండకాయ 40, పచ్చిమిర్చి 55, బజ్జీ మిర్చి 45, కాకరకాయ 35, బీరకాయ 38, క్యాబేజీ 19, బీన్స్ 60, క్యారెట్ 23, గోబీ 18, దొండకాయ 23, చిక్కుడు 60, గోరుచిక్కుడు 35, బీట్‌రూట్ 23, క్యాప్సికం 70, ఆలు 28, కీరా 23, దోసకాయ 18, సొరకాయ 9, పొట్లకాయ 15, కంద 65, ఉల్లిపొరక 35, ఉల్లిగడ్డ 22, మామిడికాయ10–15, అరటికాయ 8–9, చామగడ్డ35, ముల్లంగి 4–6, చిలగడదుంప 19, గుమ్మడికాయ40, నిమ్మకాయలు 55–60, మునగకాయలు 5–6, పచ్చిబఠాణి 60, బొప్పాయి 40, పుట్టగొడుగులు 40, ఎండుమిర్చి 200, అల్లం 180, వెల్లుల్లి 200, చింతపండు 140, పండుమిర్చి 80, ఉసిరి 40, వేరుశెనగ నూనె 165, పామాయిల్ 97. ఈ ధరలు రేపు ఉదయం 8 గంటల వరకు అమలులో ఉంటాయి.

ఎఫ్ కేఫ్, బార్ ప్రారంభం

మాదాపూర్: మాదాపూర్‌లోని క్యాపిటల్ పార్కులో ఎఫ్ కేఫ్, బార్‌ను శనివారం ప్రారంభించారు. బిగ్‌బాస్ సన్నీ, అర్జున్, మెహబూబ్, అశ్విని, తనీస్, నవీన్, మహేశ్‌లతో పాటు పలువురు సినీతారలు పాల్గొన్నారు. రుచికరమైన పానీయాలు, ఫుడ్, పల్సేటింగ్ బీట్‌లు, లైవ్ మ్యూజిక్ ఉంటాయని నిర్వాహకులు తెలిపారు.

కూలిన భారీ చెట్టు... తప్పిన ప్రమాదం

మూసాపేట: స్థానిక పూల దుకాణం వద్ద భారీ చెట్టు శుక్రవారం రాత్రి కూలింది. రోడ్డు పక్కన సుమారు 25 సంవత్సరాల క్రితం మొక్క నాటగా.. పెద్ద వృక్షమైంది. చెట్టు పూలదుకాణంపై ఒరగటంతో ప్రమాదం తప్పింది. శనివారం ఉదయం విద్యుత్ సరఫరా నిలిపి వేసి డిజాస్టర్ టీమ్ చెట్టును పూర్తిగా తొలగించింది.



కాంగ్రెస్‌లోకి వెంకటేశ్‌గౌడ్

ఆల్విన్‌కాలనీ: డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేశ్‌గౌడ్ శనివారం బీఆర్‌ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. సీఎం రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ, జీహెచ్‌ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి సమక్షంలో పార్టీలో చేరారు. వీరికి దీపాదాస్ మున్షీ, రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు.

కార్పొరేటర్ పదవికి రాజీనామా చేయాలి..

దొడ్ల వెంకటేశ్ గౌడ్ కార్పొరేటర్ పదవికి రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరాలని ఆల్విన్‌కాలనీ డివిజన్ బీఆర్‌ఎస్ పార్టీ మాజీ అధ్యక్షుడు జిల్లా గణేశ్ నేత శనివారం డిమాండ్ చేశారు. బీఆర్‌ఎస్‌లో అనేక పదవులను అనుభవించి.. అధికారం కోల్పోయిన మూడు నెలల్లోనే పార్టీ మారడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో డివిజన్‌లో 90 శాతం పనులు పూర్తయ్యాయని పలుమార్లు మీడియా సమక్షంలో చెప్పిన వెంకటేశ్.. ఇప్పుడు డివిజన్ అభివృద్ధి కోసం పార్టీ మారుతున్నానని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ఆయన వెళ్లిపోయినా మేమంతా ఎమ్మెల్యే గాంధీ వెంటే ఉంటామని, బీఆర్‌ఎస్ పార్టీలోనే కొనసాగుతామని గణేశ్ స్పష్టం చేశారు.



దీపాదాస్ మున్షీ, మేయర్ విజయలక్ష్మి, సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన వెంకటేశ్

ఇఫ్తార్‌కు హాజరైన కాంగ్రెస్ నాయకులు



ఇఫ్తార్ విందులో పాల్గొన్న సునీత మహేందర్ రెడ్డి, బండి రమేశ్ తదితరులు

కూకట్‌పల్లి: ముస్లిం మైనార్టీ వర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే ప్రాధాన్యం ఇస్తోందని కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేశ్ పేర్కొన్నారు. రంజాన్ పురస్కరించుకొని బాలాజీనగర్ డివిజన్ హబీబ్‌నగర్‌లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు మల్కాజ్‌గిరి పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి సునీత మహేందర్‌రెడ్డి, మేడ్చల్, మల్కాజ్‌గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డితో కలిసి రమేశ్ పాల్గొన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, బి–బ్లాక్ అధ్యక్షుడు తూము వేణు, రేష్మ, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

కార్పొరేటర్‌ని కలిసిన దళిత నేతలు



కార్పొరేటర్ నర్సింహయాదవ్‌ను కలసిన దళిత నాయకులు

ఓల్డ్ బోయిన్‌పల్లి: బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు సహకరించాలని దళిత ఐక్య వేదిక నాయకులు ఓల్డ్ బోయిన్‌పల్లి కార్పొరేటర్‌ను కలసి విన్నవించారు. ఈమేరకు శనివారం కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్‌ను ఆయన నివాసంలో దళిత నాయకులు గడ్డం నర్సింగ్‌రావు, బుర్రి యాదగిరి, బాల్‌నర్సింహ, నల్లోల రాజేందర్, జగదీశ్ కలిశారు. ఏప్రిల్ 5వ తేదీన జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నామని, అందుకు సహకరించాలని కోరారు. ఇందుకు స్పందించిన కార్పొరేటర్.. జయంతి రోజు వెయ్యి మందికి అన్నదానం చేస్తానని హామీ ఇచ్చారు. జయంతి వేడుకలను హస్మత్‌పేట చౌరస్తాలో నిర్వహించేందుకు సహకరిస్తామని కార్పొరేటర్ తెలిపారు. కార్యక్రమంలో దళిత ఐక్యవేదిక నాయకులు శశికళ, రోజా, ప్రదీప్, రాజు, గణేశ్, శివ, సత్యనారాయణ తదితరులున్నారు.

నేడు బీజేపీ సమావేశం

మోతీనగర్: అల్లాపూర్ డివిజన్ గాయత్రినగర్‌లోని బీజేపీ కార్యాలయంలో మేడ్చల్ జిల్లా సెక్రటరీ పులిగొళ్ల శ్రీనివాస్‌యాదవ్ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 10 గంటలకు బూత్‌స్థాయి కమిటీ, శక్తి కేంద్రం ఇన్‌చార్జీల సమావేశం జరగనుంది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కూకట్‌పల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి మాధవరం కాంతారావు, కార్యవర్గ సభ్యుడు వడ్డేపల్లి రాజేశ్వరరావు హాజరవుతారు. డివిజన్ పరిధిలోని బూత్ అధ్యక్షులు, శక్తి కేంద్రం ఇన్‌చార్జీలు, మోర్చాల నాయకులు, జిల్లా నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని బీజేపీ కంటెస్టెడ్ కార్పొరేటర్ అభ్యర్థి పులిగొళ్ల శ్రీలక్ష్మి యాదవ్, అల్లాపూర్ డివిజన్ అధ్యక్షుడు విజయ్‌కుమార్‌లో శనివారం ఒక ప్రకటనలో కోరారు.

మెరుగైన స్కోర్‌కు 'సొల్యూషన్స్ 3 ఎక్స్'

బంజారాహిల్స్: పీసీసీ పరీక్షల్లో అత్యధిక స్కోర్లను సాధించేందుకు సొల్యూషన్స్ 3ఎక్స్ ఎంతగానో ఉపయోగపడుతుందని నిర్వాహకులు తెలిపారు. బంజారాహిల్స్‌లో జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ... సాంప్రదాయ విద్య నుంచి డైనమిక్ హెల్త్‌కేర్ రంగానికి మారడం చాలామంది గ్రాడ్యుయేట్లకు, ముఖ్యంగా వైద్య రంగంలో గణనీయమైన సవాలుగా ఉందన్నారు. సొల్యూషన్స్ 3ఎక్స్ ద్వారా ప్రయోగశాల అనుభవం, ఇంటరాక్టివ్ లెర్నింగ్‌కు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. అనుభవజ్ఞులైన ఆరోగ్య సంరక్షణ నిపుణులచే సూక్ష్మంగా రూపొందించబడిన పాఠ్యాంశాలు గ్రాడ్యుయేట్లు కెరీర్‌లో ఉన్నతంగా రాణించేందుకు దోహదం చేస్తాయన్నారు. ఇంటరాక్టివ్ లెర్నింగ్, గేమిఫికేషన్ వంటి వినూత్న అభ్యాస పద్ధతులను ఉపయోగించి సొల్యూషన్స్ 3ఎక్స్ ఇటీవల 80 మంది విద్యార్థులు సర్టిఫికేషన్ పరీక్షలను విజయవంతంగా పూర్తి చేయడంలో సహాయపడిందన్నారు.

రజాకార్ సినిమాను బ్యాన్ చేయాలి: ఏఐవైఎఫ్

హిమాయత్‌నగర్: మత విద్వేషాలను రెచ్చగొడుతూ, చరిత్రను వక్రీకరిస్తూ మతాల మధ్య వైషమ్యాలు సృష్టించే రాజాకార్ సినిమాను బ్యాన్ చేయాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) డిమాండ్ చేసింది. ఏఐవైఎఫ్ రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ సమావేశం శనివారం హిమాయత్‌నగర్‌లోని సత్య నారాయణరెడ్డి భవన్‌లో రాష్ట్ర అధ్యక్షుడు వలి ఉల్లా ఖాద్రీ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి వలి ఉల్లా ఖాద్రీ, కె.ధర్మేంద్ర మాట్లాడుతూ... రెండు మతాల మధ్య వైరుధ్యాలను సృష్టించి ఘర్షణలకు బీజేపీ తెరలేపిందని ఆరోపించారు. 'మనుషులను చంపగలరు కానీ మా మతాన్ని, హిందువులను చంపలేరు' అనే డైలాగులతోనే వివాదం చేస్తున్నారన్నారు. 'దున్నేవాడికే భూమి' అనే నినాదం కమ్యూనిస్టులదని, దోపిడీకి వ్యతిరేకంగా భూస్వాములపై ఎర్రజెండా నీడలో పోరాడారన్నారు. ఏఐవైఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్, రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ కుసుకుంట్ల శంకర్, బిజ్జి శ్రీనివాసులు, టి. సత్య ప్రసాద్, పేరబోయిన మహేందర్, శ్రీమాన్ తదితరులు పాల్గొన్నారు.

టెట్ పరీక్ష ఫీజు తగ్గించాలి

ఉస్మానియా యూనివర్సిటీ: టెట్ అర్హత పరీక్ష ఫీజు తగ్గించాలని శనివారం ఓయూలో విద్యార్థులు ఆందోళన చేపట్టారు. బీఆర్‌ఎస్వీ ఆధ్వర్యంలో యూనివర్సిటీ లైబ్రరీ ఎదుట నిరసన తెలిపారు. నిరుద్యోగులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటుంటే టెట్ ఫీజును రూ.2000 వేలకు పెంచి అభ్యర్థుల జీవితాలతో చలగాటమాడుతున్నారని పేర్కొన్నారు. టెట్ ఫీజు తగ్గించకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి జంగయ్య, నాగరాజుయాదవ్, మిథున్, నాగేందర్, శ్రావ్య, విజయ్, బాలు, కృష్ణ, సాయి పాల్గొన్నారు.

వేసవిలో పక్షులకు నీళ్లు పెట్టండి

ఉస్మానియా యూనివర్సిటీ: వేసవిలో పక్షులకు జంతువులకు నీళ్లు పెట్టాలని స్టూడెంట్ ఫర్ డెవలప్‌మెంట్ (ఎస్‌ఎఫ్‌డీ) జాతీయ కన్వీనర్ మయూర్ జవేరి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నీటి కొరత తీవ్రంగా ఉండే వేసవిలో పక్షులు ఇతర జంతువుల కోసం పాత్రలు, ఇతర కుండీలను ఏర్పాటు చేసి నీటిని నింపాలన్నారు. జీవరాశులను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కో–కన్వీనర్ ధరవత్ కోటేశ్వర్, రామకృష్ణ, స్వామి, చంద్రశేఖర్, ప్రదీప్, గోపాల్, సుమన్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

నేషనల్ బిజినెస్ లీడర్ అవార్డులు

రాయదుర్గం: హైదరాబాద్ నాలెడ్జి సిటీలోని టీహబ్‌లో ట్యాక్స్ ఫిల్లింగ్ ఇండియా ఆధ్వర్యంలో 60 మంది పారిశ్రామిక వేత్తలకు నేషనల్ బిజినెస్ లీడర్ అవార్డులను ప్రదానం చేశారు. రాష్ట్ర హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి చంద్రకుమార్, ఆదాయ పన్ను కమిషనర్ జీవన్‌లాల్ జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి చంద్రకుమార్ మాట్లాడుతూ విజయం సాధించడంలో దృఢ సంకల్పం, ఆత్మవిశ్వాసం అవసరమన్నారు . 60 మంది పారిశ్రామికవేత్తలకు నేషనల్ బిజినెస్ లీడర్ అవార్డులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ట్యాక్స్ ఫిల్లింగ్ ఇండియా, నేషనల్ బిజినెస్ లీడర్ అవార్డుల వ్యవస్థాపకుడు చల్లారి శ్రీనివాస్, వరల్డ్ ఎన్విరాన్‌మెంట్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకుడు సిహెచ్ వీరభద్ర, సీఐఎస్‌ఎఫ్ కమాండో శిప్రా శ్రీవాత్సవ, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి అద్దంకి దయాకర్, మల్లారెడ్డి నారాయణ హెల్త్‌సిటీ డాక్టర్ ప్రీతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. అవార్డులు పొందిన వారిలో డాక్టర్స్ ప్రాపర్టీస్ ఎండి తమ్మినేని సత్యనారాయణ, సంకల్ప్ గ్రూప్‌కు చెందిన వీర్‌విక్రమ్, పినాకిల్ ఎడ్యుకేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ సత్యశ్రీగుప్తా, వజ్ర ఈవెంట్స్ అరుణ్, మహ్మద్ గులామ్, అల్లు గోవిందరెడ్డి, జెమ్ ఓపెన్ క్యూబ్ సీఈఓ వినోద్, బీఓఆర్ వ్యవస్థాపకుడు ప్రశాంత్ అవార్డులు పొందారు.

ఫార్మా కంపెనీకి తాళం

మియాపూర్ : చందానగర్ సర్కిల్–21 పరిధిలోని మియాపూర్‌లో ఉన్న హరిజన్ ఫార్మా కంపెనీ ఆర్సీ పన్నులు చెల్లించకుండా కాలయాపన చేస్తున్నందున జీహెచ్‌ఎంసీ అధికారులు శనివారం కంపెనీకి తాళం వేశారు. జీహెచ్‌ఎంసీ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. మియాపూర్‌లోని హరిజన్ ఫార్మా కంపెనీ గత కొన్ని సంవత్సరాలుగా ఆర్సీ పన్నులు రూ.కోటి నలబైఆరు లక్షలు (వడ్డీతో కలిపి) చెల్లించాల్సి ఉంది. గత కొన్ని సంవత్సరాలుగా ఆర్సీ పన్నులు చెల్లించనందున జీహెచ్‌ఎంసీ అధికారులు కంపెనీకి నోటీసులు పంపారు. స్పందించకపోవడంతో జీహెచ్‌ఎంసీ శానిటేషన్ సూపర్‌వైజర్ శ్రీనివాస్ సిబ్బందితో కలిసి కంపెనీ గేట్లకు తాళాలు వేశారు.

అలరించిన కళా నీరాజనం

మాదాపూర్: శిల్పారామంలో శనివారం ఎస్‌వీఎస్ కళానికేతన్ కళా నీరాజనం కూచిపూడి నృత్యప్రదర్శనతో అలరించారు. హేమ వనసర్ల శిష్యబృందం వినాయకకౌతం, చక్కనితల్లికి, బాలాత్రిపుర సుందరి, మూషిక వాహన, ముద్దుగారే యశోద, రామ కోదండ రామ, జతిస్వరం, అష్టలక్ష్మీ, పుష్పాంజలి తదితర అంశాలను ప్రదర్శించి అలరించారు. కార్యక్రమంలో కళాకారులు జస్వితశ్రీ, తన్మయి, హర్షిణి, శ్రీదర్శిని, సహస్ర, అనన్య, అనూష ,శ్రీప్రియ, ధన్విత, రితిక, భవ్యశ్రీ, కాత్యాయిని, వర్ష తదితరులు పాల్గొన్నారు. నాట్యగురువులు రాధేశ్యామ్, పద్మకళ్యాణ్‌లు కళాకారులను సత్కరించారు.